సాక్షి
పల్నాడు

7

మంగళవారం । 31 । జనవరి । 2023

● విద్యార్థులంతా సేఫ్

సత్తెనపల్లి మండలం రామకృష్ణాపురంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఏపీ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో అస్వస్థతకు గురైన విద్యార్థినులంతా క్షేమంగా ఉన్నారని మంత్రులు అంబటి రాంబాబు, మేరుగ నాగార్జున, విడదల రజని స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్, జేసీ శ్యాంప్రసాద్‌తో కలిసి వైద్యశాలలో చికిత్స పొందు తున్న విద్యార్థినులను మంత్రులు అంబటి, మేరుగ పరామర్శించారు.

- సత్తెనపల్లి



సత్తెనపల్లి ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న విద్యార్థినులు

-10లో▸

న్యూస్‌రీల్

మహాత్మా గాంధీకి కలెక్టర్, జేసీ నివాళి



గుంటూరు వెస్ట్ (క్రీడలు): జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో పూలమాల వేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ అహింసా మార్గాన్ని ఎంచుకుని దేశానికి స్వాతంత్ర్యం తేవడంలో కీలక భూమిక పోషించిన మహనీయుడన్నారు. శాంతి, సహనం ద్వారా ఏదైనా సాధించవచ్చని మహాత్ముడు నిరూపించారని పేర్కొన్నారు. ఆయన మార్గాన్ని అనుసరించాలన్నారు. ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జేసీ రాజకుమారి, డీఆర్వో చంద్రశేఖరరావు, అధికారులు మహాత్మునికి ఘనంగా నివాళులర్పించారు.

స్పందనకు గైర్హాజరైతే షోకాజ్ నోటీసులు

కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి హెచ్చరిక



గుంటూరు వెస్ట్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమానికి గైర్హాజరయ్యే అధికారులకు ఇక నుంచి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా, మండల స్థాయి అధికారులు తప్పక హాజరుకావాలన్నారు. జిల్లా నలుమూలల నుంచి ప్రజలు తమ సమస్యలు పరిష్కరిస్తారని ఎన్నో ఆశలతో స్పందనకు వస్తారన్నారు. దీనిని గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. కొందరు చేస్తున్న తప్పులకు అందరూ ఇబ్బంది పడకూడదన్నారు. ఉదయం 9:15 గంటలకే అందరూ హాజరు కావాలన్నారు. కోర్టు కేసులుంటే తక్షణం ఆన్సర్స్ వేయాలన్నారు. సమస్య పరిష్కారం కాకపోతే అర్జీదారునికి వివరించి తెలపాలన్నారు. వచ్చిన 144 అర్జీలను కలెక్టర్, జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి, డీఆర్వో చంద్రశేఖర రావు, జిల్లా అధికారులు పరిశీలించారు.

మెడికల్ ఆఫీసర్ ఉద్యోగాలకు వాక్‌ఇన్ ఇంటర్వ్యూలు


గుంటూరు మెడికల్: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం పరిధిలో కాంట్రాక్టు మెడికల్ ఆఫీసర్ ఉద్యోగాలకు వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి డీఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ జె.హనుమంతరావు తెలిపారు. ఎంబీబీఎస్ విద్యార్హత ఉన్నవారు మెడికల్ ఆఫీసర్ ఉద్యోగానికి అర్హులని, ఉద్యోగాలకు ఎంపికైన వారికి నెలకు రూ.53,495 రెమ్యూనరేషన్‌గా చెల్లిస్తారన్నారు. బీసీ–బీ, జనరల్ మూడు, బీసీ–బీ ఉమెన్ రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. బీసీ కులాలకు సంబంధించిన ఎవరైనా వాక్ ఇన్ ఇంటర్వ్యూలకు హాజరు కావచ్చని వెల్లడించారు. ఫిబ్రవరి 1వ తేదీ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు గుంటూరు డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో జరిగే ఇంటర్వ్యూలకు ఒరిజినల్ సర్టిఫికెట్లు, జిరాక్స్ కాపీలు ఒక సెట్ తీసుకురావాలన్నారు.

చిన్నారి సహృదయానికి అభినందన

సైనిక సంక్షేమ నిధికి రూ.10 వేలు చందా ఇచ్చిన హర్షియా



గుంటూరు వెస్ట్: చిన్నచిన్న సంఘటనలు ఉన్నతాధికారులను సైతం కదిలిస్తుంటాయి. చిన్నారులు చాటే దేశభక్తికి ఎవరైనా ముచ్చటపడాల్సిందే. ఇటువంటి సంఘటనే సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలోని స్పందన కార్యక్రమంలో జరిగింది. హర్షియా హసన్ అనే ఏడేళ్ల చిన్నారి తాను కిడ్డీ బ్యాంకులో దాచుకున్న రూ.10 వేలను సైనిక సంక్షేమ నిధికి విరాళంగా అందజేసి తన దేశభక్తిని చాటుకుంది. ఈ మొత్తాన్ని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డికి స్వయంగా అందజేసింది. దీంతో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి, డీఆర్వో చంద్రశేఖరరావు ఆ చిన్నారి సహృదయానికి ముచ్చటపడటమే కాకుండా ఆశీర్వదించారు. చిన్నారి తండ్రి బాజి పఠాన్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. ఇదే కార్యక్రమంలో మాజీ సైనికుద్యోగి నాగమల్లేశ్వరరావు కూడా కలెక్టర్‌కు రూ.70 వేల చెక్కును అందజేశారు.



జగనన్న చేదోడు పథకం మూడో విడత నగదు బదిలీని బటన్ నొక్కి ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వేదికపై మంత్రులు విడదల రజిని, కారుమూరి, వేణుగోపాలకృష్ణ, జెడ్పీ చైర్‌పర్సన్ హెనీక్రిస్టినా, ఎమ్మెల్యేలు నంబూరు, పీఆర్కే, ఎమ్మెల్సీ పోతుల సునీత, కలెక్టర్ శివశంకర్ తదితరులు

గుండెల్లో సామి గూటి ముందుకు రావడంతో పల్నాడు గడ్డ మురిసింది. చేదోడు నవుతానంటూ కదిలివచ్చిన నాయకుడికి జనం జేజేలు పలికారు. సోమవారం వినుకొండలో జగనన్న చేదోడు పథకం మూడో విడత నగదు బదిలీ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. వినుకొండపై సీఎం వరాల జల్లుతో ప్రజల గుండెల్లో హరివిల్లు విరిసింది. సంక్షేమ సారథి ప్రతి అడుగుకు.. ప్రతి మాటకు వినుకొండ మురిసింది. పూలజల్లు కురిసింది. అపూర్వ స్వాగతం పలికింది.

ఇది జగనన్న అభివృద్ధికి సాక్ష్యం



ఎమ్మెల్యే బొల్లా

వినుకొండ నియోజకవర్గానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అడగక ముందే ఎన్నో వరాలు ఇచ్చారని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పేర్కొన్నారు. గత వినుకొండను, ప్రస్తుత వినుకొండను చూస్తే జగనన్న పాలనలో ఎంత అభివృద్ధి జరిగిందో తెలిసిపోతుందన్నారు. వినుకొండకు ఘాట్‌రోడ్డు, నియోజకవర్గ ప్రజల దాహార్తిని తీర్చారని తెలిపారు. రోడ్ల విస్తరణ, షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణం, అగ్రహారం భూముల పరిష్కారం చూపారన్నారు. నేడు 100 పడకల ఆసుపత్రి, బొల్లాపల్లిలో 20 గ్రామాలకు తాగునీటి సమస్య పరిష్కారం, మైనార్టీ కళాశాల మంజూరు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రికి నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. అనుకున్నదానికన్నా సీఎం సభ విజయవంతం చేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

ప్రణమిల్లిన పల్నాడు

- సీఎం వైఎస్ జగన్ వినుకొండ పర్యటన విజయవంతం
- భారీగా తరలివచ్చిన జనవాహిని
- ముఖ్యమంత్రి వరాల జల్లుతో మురిసిన వినుకొండ

- నియోజకవర్గానికి పలు అభివృద్ధి పనులు మంజూరు
- వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రిని రూ.15 కోట్లతో 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధికి హామీ
- రూ.12 కోట్లతో బొల్లాపల్లి మండలంలో 20 గ్రామాలకు తాగునీటి వసతి
- పట్టణంలో రూ.10 కోట్లతో ముస్లిం మైనార్టీ కళాశాల
- ఉత్సాహంగా జగనన్న చేదోడు నగదు బదిలీ సభ



వినుకొండలో జరిగిన జగనన్న చేదోడు పథకం నగదు జమ సభకు హాజరైన జన సందోహంలోని ఓ భాగం

సాక్షి, నరసరావుపేట: పేదల జీవితాలను బాగు చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తమ ప్రాంతానికి రావడంతో పల్నాడు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. వేలాదిగా తరలివచ్చి ప్రజా సంక్షేమ పాలన కొనసాగించాలని తమ మద్దతు ప్రకటించారు. పల్నాడు జిల్లా వినుకొండ పట్టణంలో జగనన్న చేదోడు మూడో విడత నగదు బదిలీని బటన్ నొక్కి ప్రారంభించడానికి సీఎం జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా చేదోడు లబ్ధిదారులు థ్యాంక్యూ సీఎం జగనన్న అంటూ ఆప్యాయంగా తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. సభకు వచ్చిన ప్రజలు కేరింతలు, నినాదాలతో సభ ఉత్తేజభరితంగా సాగింది. ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి వినుకొండకు వచ్చిన వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేదోడు సభ విజయవంతంగా ముగిసింది.

వినుకొండకు వరాల జల్లు..

ముఖ్యమంత్రి వినుకొండ నియోజకవర్గానికి వచ్చిన నేపథ్యంలో స్థానికంగా ఉన్న కొన్ని సమస్యలను పరిష్కరించమని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు విన్నవించుకున్నారు. తన ప్రసంగంలో భాగంగా ముఖ్యమంత్రి వినుకొండ నియోజకవర్గానికి వరాల జల్లులు కురిపించారు. బొల్లాపల్లి మండలంలో 20 గ్రామాలకు తాగునీటి వ్యవస్థ కోసం సీపీడబ్ల్యూఎస్ స్కీం కింది రూ.12 కోట్లు ఖర్చయ్యే పథకానికి వేదిక మీద నుంచే ఆమోదం తెలిపారు. వినుకొండ పట్టణంలోని 50 పడకల సీహెచ్‌సీని రూ.15 కోట్లతో 100 పడకల సీహెచ్‌సీగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. వెంటనే పనులు ప్రారంభిస్తామని ప్రకటించారు. రూ.10 కోట్లతో వినుకొండలో ముస్లిం మైనార్టీ కాలేజీని మంజూరు చేశారు. దేవుడి ఆశీస్సులతో మీ అందరికీ ఇంకా మంచి చేసే అవకాశం ఇవ్వాలని, మనసారా కోరుకుంటున్నానని సీఎం పేర్కొన్నారు.

హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం..

జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సాదరస్వాగతం పలికారు. మంత్రులు కారుమూరి నాగేశ్వరరావు, విడదల రజిని, అంబటి రాంబాబు, మేరుగ నాగార్జున, చెల్లుబోయిన వేణుగోపాల్, ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, అయోధ్యరామిరెడ్డి, ప్రభుత్వ విప్‌లు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, జంగా కృష్ణమూర్తి, ఎమ్మెల్యేలు బొల్లా బ్రహ్మనాయుడు, గోపిరెడ్డి, కాసు మహేష్‌రెడ్డి, నంబూరి శంకర్‌రావు, ఎమ్మెల్సీలు అప్పిరెడ్డి, పోతుల సునీత, కల్పలత, జెడ్పీ చైర్‌పర్సన్ హెనీక్రిస్టినా, పౌడా చైర్మన్ మిట్టపల్లి రమేష్, జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి, జేసీ శ్యాంప్రసాద్ తదితరులు మర్యాద పూర్వకంగా కలిశారు. తిరిగి వెళ్లే సమయంలో సైతం సీఎం పలువురు స్థానిక నేతలతో మాట్లాడారు. అందరిని ఆప్యాయంగా పలకరించారు.

భారీగా హాజరైన జనం..

రజక, నాయీబ్రాహ్మణ, దర్జీ వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారిని ఆదుకునే జగనన్న చేదోడు వంటి గొప్ప కార్యక్రమంలో భాగంగా వినుకొండ వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చూసేందుకు భారీగా ప్రజలు తరలివచ్చారు. ఉదయం నుంచే సభా ప్రాంతంలో అభిమానుల కేరింతలు, నృత్యాల నడుమ కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహంగా సాగింది. వేదిక మీదకు సీఎం రాగానే సభికులు పెద్ద ఎత్తున జేజేలు పలుకుతూ స్వాగతం పలికారు. 'వై నాట్ 175' అంటూ ప్లకార్డులతో యువత సందడి చేసింది. హెలిప్యాడ్ నుంచి సభాస్థలి వరకు రోడ్డుకు ఇరువైపులా వేలాది మంది సీఎంను చూడటానికి బారులుతీరారు. పూలవర్షం కురిపించారు.



అభిమానం : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వాహనంపై పూలవర్షం కురిపిస్తున్న ప్రజలు



జనకెరటం: జగనన్న చేదోడు సభకు తరలివచ్చిన జనసందోహంలోని ఓ భాగం



కేరింత : వాహనంలో నుంచి సీఎం వైఎస్ జగన్ అభివాదం చేయడంతో జనం సంబరం

మాఘమాస వేళ.. పెళ్లి కళ

- ప్రారంభమైన శుభ ముహూర్తాలు
- ఒక్కటి కానున్న వందలాది జంటలు
- కొనుగోళ్లతో సందడిగా మార్కెట్లు
- కళకళలాడుతున్న కల్యాణ మండపాలు

యడ్లపాడు: మాఘమాసం రాకతో ఉమ్మడి గుంటూరు జిల్లాలో పెళ్లి సందడి ఆరంభమైంది. గత ఏడాది డిసెంబర్ 2 నుంచి 18వ తేదీ వరకు పరిమిత ముహూర్తాలు ఉండటంతో పెళ్లిళ్లు తక్కువగానే జరిగాయి. డిసెంబర్ 19 నుంచి ఈ ఏడాది జనవరి 23 వరకు పుష్యమాసం రావడం, అందులోనూ శూన్యమాసం కావడంతో వివాహాలు నిలిచిపోయాయి. ఈ ప్రభావం వ్యాపారాలపై కూడా పడింది. శుభకృత సంవత్సరంలో ఈ నెల 26 నుంచి మార్చి 17 వరకు (మాఘమాసం) శుభముహూర్తాలు ఉండటంతో అంతటా శుభ కార్యాలకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. నెల రోజుల తర్వాత మళ్లీ పెళ్లిబాజాలు మోగనున్నాయి. ఇంతవరకూ బోసిపోయిన కల్యాణ మండపాలు ఇకపై కళకళలాడనున్నాయి. ఇప్పటి నుంచి వివాహాలతో పాటు గృహ ప్రవేశాలు, ఇతర శుభకార్యాలకు మంచి రోజులు ఉండటంతో మళ్లీ సందడి మొదలు కానుంది. శోభాకృతనామ సంవత్సరంలోని ఏప్రిల్, జూలై మినహా మిగతా అన్ని నెలల్లో కలిపి 104 వరకు మంచి ముహూర్తాలు ఉన్నాయి. జనవరి నెలలోనే ఉమ్మడి గుంటూరు జిల్లాలో అత్యధిక వివాహాలు జరగనున్నాయి. వీటితో పాటు గృహప్రవేశాలు, నిశ్చయ తాంబూలాలు, భూమిపూజ ఇతర శుభకార్యాలు వేల సంఖ్యలో ఉన్నాయి. బంధుమిత్రుల సమక్షంలో వందలాది జంటలు ఒక్కటి కానున్నాయి.



విద్యుత్, పూలతో డెకరేషన్ చేసిన కల్యాణ వేదిక



కల్యాణ ఘట్టం

రిజర్వ్ అవుతున్న ఆలయాల గదులు, కల్యాణ మండపాలు..

శుభ ముహూర్తాలు అధికంగా ఉండటంతో పెళ్లిళ్లు జోరందుకున్నాయి. అమరావతి, చినతిరుపతిగా ప్రసిద్ధి చెందిన పెదకాకానిలోని వేంకటేశ్వరస్వామి ఆలయం, మంగళగిరి పానకాలస్వామి, కోటప్పకొండ కోటయ్యస్వామి సన్నిధి తదితర పుణ్యక్షేత్రాల వద్ద గదులు, ఫంక్షన్ హాళ్లను నిర్వాహకులు ముందుగానే రిజర్వ్ చేసుకున్నారు. పట్టణాల్లోనే కాకుండా గ్రామాల్లోని కల్యాణ మండపాలు కూడా బుక్ అయ్యాయి.

అనుబంధ రంగాలకు ఉపాధి..

పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కావడంతో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎందరికో ఉపాధి లభించనుంది. శుభ కార్యాలపై ఆధారపడిన పురోహితులు, వంటల తయారీదారులు, టెంట్‌హౌస్, లైటింగ్, ఫొటోవీడియో గ్రాఫర్స్, ట్రావెల్స్, ఆర్కెస్ట్రా బృందాలు, మంగళ వాయిద్యాలు, దర్జీలు, శుద్ధి కార్మికులు, శుభలేఖల ముద్రణ సంస్థలు, పూల వ్యాపారులు, క్యాటరింగ్, బ్యూటీషియన్స్, ఐస్‌క్రీం పార్లర్లు, పాన్‌షాపు, బంగారం, వస్త్రదుకాణాలు, కూరగాయలు పండించే రైతులకు చేతినిండా ఉపాధి లభించనుంది. గతంతో పోల్చుకుంటే అన్ని ధరలూ పెరిగిపోయాయి. ఈ ఏడాది అధిక సంఖ్యలో వివాహాలు జరుగనుండటంతో ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్ కల్యాణ మస్తు, వైఎస్సార్ షాదీతోఫా పథకాల ద్వారా చాలా జంటలకు లబ్ధి చేకూరనుంది.

ఈ ఏడాదిలో మంచి ముహూర్తాలు

ఫిబ్రవరి : 1, 8, 9, 10, 11, 12, 15, 16, 22, 23, 24, 25
మార్చి : 1, 5, 8, 9, 10, 11, 15, 17, 18, 22, 23, 24, 26
మే : 3, 4, 5, 6, 7, 8, 10, 11, 12, 13, 21, 26, 27, 28, 30, 31
జూన్ : 1, 3, 7, 8, 9, 10, 11
ఆగస్టు : 19, 20, 22, 24, 26, 29, 30, 31
సెప్టెంబర్ : 1, 2, 3, 6, 7, 8
అక్టోబర్ : 18, 19, 20, 21, 22, 24, 25, 26, 27, 31
నవంబర్ : 1, 2, 8, 9, 16, 17, 18, 19, 22, 23, 24, 25, 28, 29
డిసెంబర్ : 3, 5, 6, 7, 8, 14, 15, 16, 17, 19, 20, 21, 24, 31

పెళ్లిళ్ల పేరయ్యలకు గిరాకీ


ఈ ఏడాది వందకు పైగా ముహూర్తాలు ఉండటంతో పెళ్లిళ్ల పేరయ్యలకు గిరాకీ పెరిగింది. ప్రస్తుతం పెళ్లి చేసుకునేందుకు చాలామంది పెళ్లిళ్ల పేరయ్యల పైనే ఆధారపడుతున్నారు. అన్ని సామాజిక వర్గాల్లో అమ్మాయిలకు డిమాండ్ పెరిగింది. అబ్బాయిలు కొందరికి అందం, డబ్బు, ఉద్యోగం, హోదా ఉన్నా మ్యాచింగ్ కుదరడం లేదు. దీంతో పెళ్లిళ్ల పేరయ్యల అవసరం పెరిగింది. కొందరు అమ్మాయిలకే ఎదురు కట్నం ఇచ్చి చేసుకుంటుండగా, మరికొందరు పొరుగు రాష్ట్రాల్లోని యువతులను వివాహమాడుతున్నారు.

దివ్యాంగులకు ఉచిత వైద్య నిర్ధారణ శిబిరాలు

డీఈఓ వెంకటప్పయ్య

నరసరావుపేట ఈస్ట్: పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రత్యేక అవసరాలుగల పిల్లలకు ఉపకరణాలను అందించేందుకు ఉచిత వైద్య నిర్ధారణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటప్పయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శారీరక, మానసిక వైకల్యం, పక్షవాతం, వినికిడి లోపం, దృష్టి లోపం, మేధో వైకల్యం తదితర వైద్య పరీక్షలను నిపుణులైన వైద్యులతో నిర్వహిస్తామని పేర్కొన్నారు. మంగళవారం సత్తెనపల్లి భవిత పాఠశాలలో అమరావతి, అచ్చంపేట, బెల్లంకొండ, క్రోసూరు, ముప్పాళ్ల, పెదకూరపాడు, రాజుపాలెం, సత్తెనపల్లి మండలాల పరిధిలోని వారికి వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఫిబ్రవరి 3న పిడుగురాళ్లలోని భవిత కేంద్రంలో దాచేపల్లి, దుర్గి, గురజాల, కారంపూడి, మాచవరం, మాచర్ల, పిడుగురాళ్ల, రెంటచింతల, వెల్దుర్తి మండలాల పరిధిలోని దివ్యాంగులకు వైద్య పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులు ఆయా కేంద్రాల్లో తమ పిల్లలకు వైద్య పరీక్షలు చేయించాలన్నారు.

నిమ్మకాయల ధరలు



తెనాలిటౌన్: తెనాలి మార్కెట్‌యార్డులో సోమవారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.2,500, గరిష్ట ధర రూ.3,400, మోడల్ ధర రూ.2,900 వరకు పలికింది.


వినుకొండకు చేరుకున్న సీఎం వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డికి స్వాగతం పలుకుతున్న మంత్రి రజిని


ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందిస్తున్న మంత్రి అంబటి రాంబాబు


ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతున్న మంత్రి మేరుగ నాగార్జున


పుష్పగుచ్ఛంతో స్వాగతం పలుకుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ హెనీక్రిస్టినా


ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న రేంజ్ ఐజీ త్రివిక్రమ వర్మ


సీఎంకు స్వాగతం పలుకుతున్న జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి

తెలుగు బుక్‌ఆఫ్ రికార్డ్స్‌లో తొమ్మిదేళ్ల బుడతడికి స్థానం

4.40 నిమిషాల్లో ప్రపంచ పటంలో 195 దేశాల పేర్లు, రాజధానుల, భౌగోళిక స్థానం గుర్తింపు

నాదెండ్ల: తొమ్మిదేళ్ళ బుడతడు తన జ్ఞాపకశక్తితో ప్రపంచ పటంలోని దేశాలను, రాజధానులను గుర్తుపెట్టుకుని తెలుగు బుక్‌ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సాధించాడు. పల్నాడు జిల్లా గణపవరం గ్రామానికి చెందిన కొండెపాగ నాగేశ్వర రావు, జోత్స్నకుమారి దంపతుల కుమారుడైన తొమ్మిదేళ్ళ కొండెపాగ అఖిరానందన్ మూడో తరగతి చదువుతున్నాడు. తండ్రి నాగేశ్వరరావు ప్రైవేటు ఉద్యోగి కాగా, తల్లి గృహిణి. అఖిరానందన్ మొదటి నుంచి అనేక విషయాలపై ఆసక్తితో గమనించేవాడు. దీంతో తల్లిదండ్రులు సైన్స్ తదితర విషయాల గురించి వివరిస్తూ ప్రోత్సహించారు. ఈ క్రమంలో ప్రపంచ పటంలోని 195 దేశాల పేర్లు, భౌగోళిక స్థానం, రాజధానులు తదితరాల పేర్లు, మ్యాప్‌లో గుర్తించటం ప్రాక్టీస్ చేశాడు. కేవలం 4.40 నిమిషాల వ్యవధిలో 195 దేశాల వివరాలు గుర్తించటంతో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో పేరు సంపాదించుకున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 25న పేరు నమోదు అయినట్లు హైదరాబాద్ ప్రధాన కార్యాలయం నుం సర్టిఫికెట్లు అందుకున్నాడు. దీంతో తల్లి దండ్రులు, బంధువులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


తెలుగు బుక్‌ఆఫ్ రికార్డ్స్ సర్టిఫికెట్లు చూపుతున్న చిన్నారి కొండెపాగ అఖిరానందన్

ఒలింపిక్ సంఘం జిల్లా అధ్యక్షుడిగా వెంకటేశ్వరరెడ్డి

గుంటూరు వెస్ట్(క్రీడలు): గుంటూరు జిల్లా ఒలింపిక్ సంఘం నూతన కమిటీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చల్లా వెంకటేశ్వరరెడ్డి, కొసనా వేణుగోపాల్ ఎన్నికయ్యారు. ఆదివారం వివిధ క్రీడా సంఘాలతో నిర్వహించిన సర్వ సభ్య సమావేశంలో ఎన్నుకున్నారు. కమిటీ 2027 వరకు పనిచేస్తుంది. కోశాధికారిగా ఎం.శ్రీనివాసరెడ్డిని ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర ఒలింపిక్ సంఘం ఉపాధ్యక్షులు బడేటి వెంకట్రామయ్య వ్యవహరించారు.



HR Executive - 1
Admin Executive - 1
Sales Manager - 3
Sales Executive - 15
1st Line Sai Nagar Narasaraopet | Feb 1,2 10am - 12pm
PH : 95 73 47 43 47
rtha | Authorised Sub Broker of MOTILAL OSWAL

సత్తాచాటిన ఎస్‌కేఆర్‌బీఆర్

● మెరుపు ఇన్నింగ్స్‌తో ఆర్‌వీఆర్ విజయం ● ఉత్సాహంగా సాక్షి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు

Regional sponsor District sponsor

నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న సాక్షి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలలో ఎస్‌కేఆర్‌బీఆర్ కళాశాల జట్టు సత్తా చాటింది. సోమవారం మూడు మ్యాచ్‌లు నిర్వహించగా ఎస్‌కేఆర్‌బీఆర్ జట్టు రెండు మ్యాచ్‌లలో, ఆర్‌వీఆర్ జట్టు ఒక మ్యాచ్‌లో విజయం సాధించింది. మ్యాచ్‌లకు అంపైర్లుగా పి.అజయ్, కె.నవీన్‌రెడ్డి, జె.కోటేశ్వరరావు వ్యవహరించారు. ఎన్‌ఈసీ కళాశాల వ్యాయామ అధ్యాపకుడు ఎల్.కృష్ణారెడ్డి, నిట్ కళాశాల పీడీ రాజేంద్రబాబు మ్యాచ్‌లను పర్యవేక్షించారు.

నరసరావుపేట ఈస్ట్

బ్యాటింగ్, బౌలింగ్ ఎస్‌కేఆర్‌బీఆర్ బలం




విజయం సాధించిన ఎస్‌కేఆర్‌బీఆర్ జట్టు, తొలి మ్యాచ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ హేమంత్

మొదటి మ్యాచ్‌లో ఎస్‌కేఆర్‌బీఆర్ కళాశాల జట్టు ఏడు వికెట్ల తేడాతో బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల జట్టుపై విజయకేతనం ఎగురవేసింది. టాస్ గెలిచిన ఎస్‌కేఆర్‌బీఆర్ జట్టు బౌలింగ్ ఎంచుకోగా, బ్యాటింగ్‌కు దిగిన బాపట్ల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 68 పరుగులు చేసింది. ఎస్‌కేఆర్‌బీఆర్ బౌలర్ హేమంత్ రెండు ఓవర్లలో 17 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు సాధించాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఎస్‌కేఆర్‌బీఆర్ జట్టు 6.1 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 69 పరుగులతో విజయం సాధించింది. బౌలింగ్‌లో రాణించి మూడు వికెట్లు సాధించటంతో పాటు బ్యాటింగ్‌లోనూ సత్తా సాటి 30 పరుగులు సాధించిన ఎస్‌కేఆర్‌బీఆర్ ఆల్‌రౌండర్ హేమంత్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ లభించింది.

మెరుపు ఇన్నింగ్స్‌తో ఆర్‌వీఆర్ విజయం




రెండవ మ్యాచ్ విజేత ఆర్‌వీఆర్ అండ్ జేసీ జట్టు, రెండవ మ్యాచ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ నిఖిల్ శ్యామ్

రెండవ మ్యాచ్‌లో నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాల జట్టుపై ఆర్‌వీఆర్ అండ్ జేసీ కళాశాల జట్టు విజయం సాధించింది. టాస్ గెలిచిన ఆర్‌వీఆర్ జట్టు బౌలింగ్ ఎంచుకోగా, బ్యాటింగ్‌కు దిగిన ఎన్‌ఈసీ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 72 పరుగులు చేసింది. ఆర్‌వీఆర్ బౌలర్ భాను రెండు వికెట్లు సాధించాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఆర్‌వీఆర్ జట్టు మరో మూడు బంతులు మిగిలి ఉండగానే 4 వికెట్లు కోల్పోయి 74 పరుగులతో విజయం సాధించింది. జట్టులోని నిఖిల్‌శ్యామ్ 19 బంతుల్లో నాలుగు ఫోర్లు, ఒక సిక్స్‌తో 32 పరుగులు సాధించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కైవసం చేసుకున్నాడు.

ఎస్‌కేఆర్‌బీఆర్ జయకేతనం




అంపైర్లు పి.అజయ్, కె.నవీన్ రెడ్డి, జె.కోటేశ్వరరావు, మూడవ మ్యాచ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ తౌఫిక్

మూడవ మ్యాచ్‌లో బౌలింగ్, బ్యాటింగ్‌లో సత్తా చాటిన ఎస్‌కేఆర్‌బీఆర్ కళాశాల జట్టు కళ్లం హరనాథ్‌రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల జట్టుపై 23 పరుగుల తేడాతో విజయం సాధించింది. కళ్లం జట్టు తొలి మ్యాచ్‌లో విజేతగా నిలిచిన ఎస్‌కేఆర్‌బీఆర్ జట్టు మధ్య జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచిన కళ్లం జట్టు బౌలింగ్ ఎంచుకోగా, బ్యాటింగ్‌కు దిగిన ఎస్‌కేఆర్‌బీఆర్ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 118 పరుగులు సాధించింది. జట్టులోని తౌఫిక్ 18 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 51 పరుగులు సాధించాడు. బ్యాటింగ్‌కు దిగిన కళ్లం జట్టు 10 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 95 పరుగులు చేసి ఓటమిపాలైంది. ఎస్‌కేఆర్‌బీఆర్ బౌలర్లు గణేష్-3, మహేష్-2, జానీ భాషా-2 వికెట్లు సాధించి కళ్లం బ్యాట్స్‌మెన్‌లకు కళ్లెం వేశారు. తౌఫిక్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ లభించింది.

స్పర్శలేని మచ్చలుంటే సంప్రదించండి

కుష్ఠు వ్యాధిపై పక్షోత్సవాలను ప్రారంభించిన వైద్యాధికారులు

నరసరావుపేట: చర్మంపై స్పర్శలేని మచ్చలు, మందంగా మెరిసే జిడ్డుగల చర్మం రెండు లక్షణాలు ఉన్న వారు వెంటనే సమీపంలోని ప్రభుత్వ వైద్యశాలను సంప్రదించాలని జిల్లా లెప్రసీ, టీబీ, హెచ్ఐవీ వైద్యాధికారి డాక్టర్ కె.పద్మావతి కోరారు. సోమవారం మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా కుష్ఠు వ్యాధి వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని తన కార్యాలయంలో జిల్లాలోని పీహెచ్‌సీ పరిధిలో గల గ్రామపంచాయతీ, పట్టణ వార్డుల్లో కుష్ఠు వ్యాధిపై అవగాహన కోసం వచ్చే నెల 13వ తేదీ వరకు నిర్వహించే పక్షోత్సవాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కుష్ఠువ్యాధిని సులభంగా గుర్తించవచ్చని, సులభంగా నయం చేయవచ్చన్నారు. జిల్లాలోని అన్నీ కేసులను ప్రారంభ దశలోనే గుర్తించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. కుష్ఠు వ్యాధి సోకిన వారిపట్ల వివక్ష ప్రదర్శించమని, వారిని జీవన స్రవంతిలోకి తెచ్చేందుకు అన్నీ విధాల కృషిచేస్తామని, వ్యాధిపై పోరాడి దానిచరిత్రను మార్చేద్దామమంటూ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ జి.శోభారాణి, డాక్టర్లు నాగపద్మజ, హనుమకుమార్ పాల్గొన్నారు.


గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న డాక్టర్ పద్మావతి

విపత్తుల్లో సేవలందించేందుకే ‘ఆపదమిత్ర’

జెడ్పీ సీఈవో శ్రీనివాస రెడ్డి

నరసరావుపేట రూరల్: విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడి వారికి సహాయ, సహకారాలు అందించేందుకు ఆపదమిత్ర పథకం దోహదపడుతుందని జెడ్పీ సీఈవో డాక్టర్ జి. శ్రీనివాసరెడ్డి తెలిపారు. కోటప్పకొండ డీఆర్‌డీఏ శిక్షణ కేంద్రం ఆపదమిత్ర పథకంపై కమ్యూనిటీ వలంటీర్లకు 12 రోజుల పాటు నిర్వహించిన శిక్షణ తరగతులు సోమవారం ముగిశాయి. కార్యక్రమానికి జెడ్పీ సీఈవో డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డీపీవో విజయ భాస్కరరెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జెడ్పీ సీఈవో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు, విపత్తుల సమయంలో ప్రజలకు సేవలు అందించేందుకు కమ్యూనిటీ వలంటీర్లను ప్రభుత్వం సిద్ధం చేస్తుందన్నారు. ఇందులో భాగంగా ఆపదమిత్ర పథకాన్ని తీసుకువచ్చి కమ్యూనిటీ వలంటీర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. వరదలకు ఎక్కువగా గురవుతున్న కృష్ణా నది పరీవాహక ప్రాంతంలోని వలంటీర్లకు మొదటి విడతగా శిక్షణ ఇచ్చినట్టు వివరించారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న వలంటీర్లకు ఆపదమిత్ర కిట్లు, సర్టిఫికెట్లు, ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవోలు శ్రీనివాసరావు, శ్రీనివాసరెడ్డి, ఈవోపీఆర్‌డీ విజయ కుమార్, జెడ్పీ సహాయ మిత్రలు ఆర్.నాగేశ్వర రావు, పి.నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు కేవీ శివప్రసాద్, మస్తాన్‌వలి, స్వర్ణలత కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


ఆపదమిత్ర కిట్లు, సర్టిఫికెట్లు అందజేస్తున్న శ్రీనివాసరెడ్డి

నాటుసారా తయారు చేస్తే కఠిన చర్యలు

బాపట్లటౌన్: నాటుసారా తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ ఎ. శ్రీనివాసరావు హెచ్చరించారు. జిల్లా పోలీసులు, సెబ్ అధికారులు 200 మంది బృందాలుగా ఏర్పడి జిల్లాలోని అడవుల దీవి, స్టువర్టుపురం, దిండి, ఏమినేనివారి పాలెం గ్రామాల్లో సోమవారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. కుందేరు వాగులో 400 లీటర్ల బెల్లం ఊట డ్రమ్ములను వెలికి తీసి, వాటిని ధ్వంసం చేశారు. ఇప్పటికే జిల్లాలో నాటుసారా తయారు చేస్తున్న 13 మందిపై పీడీ యాక్ట్ కేసులు నమోదుచేశామన్నారు. కార్యక్రమంలో సెబ్ సీఐ ఎస్. శ్రీనివాసరావు, రూరల్ సీఐ జి.వేణుగోపాలరెడ్డి, వెదుళ్లపల్లి ఎస్ఐ నాగశ్రీను పాల్గొన్నారు.

మొక్కజొన్న విత్తనాల వ్యాపారిపై కేసు

మార్టూరు: మండలంలోని కోలలపూడి గ్రామానికి చెందిన వల్లెపు శ్రీనివాసరావు స్థానికంగా రైతుల నుంచి మొక్కజొన్న, మినుము, అపరాలు కమీషన్ ప్రాతిపదికపై మధ్యవర్తిగా ఉంటూ వ్యాపారులకు విక్రయిస్తుంటాడు. ఈ క్రమంలో కర్ణాటక రాష్ట్రం చిక్‌బళ్లాపూర్ జిల్లా కేంద్రానికి చెందిన కే కృష్ణవేణి ఆమె భర్త వెంకటేష్ వారి కుమారుడు గోవర్ధన్, వెంకటేష్ తండ్రి శ్రీనివాసులు గత ఏడాది జూన్‌లో కోలలపూడి గ్రామం వచ్చి రైతుల నుంచి మొక్కజొన్నలు తమకు విక్రయిస్తే 10 రోజుల్లో నగదు ఇస్తామని శ్రీనివాసరావును నమ్మించారు. వారిని నమ్మి గ్రామానికి చెందిన రైతుల నుంచి రూ.45.50 లక్షల విలువైన 15 లోడుల మొక్కజొన్న విత్తనాలను నిందితులకు సరఫరా చేశాడు. అప్పటి నుంచి శ్రీనివాసరావు నగదు గురించి ఎన్నిసార్లు అడిగినా కృష్ణవేణి కుటుంబం స్పందించక పోవడంతో నగదు కోసం రైతుల ఒత్తిడి పెరిగిపోగా సోమవారం సాయంత్రం బాధితుడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

నేడు ‘డ్రగ్స్’ కార్యాలయం ప్రారంభం

● రాష్ట్రంలో 12 నూతన కార్యాలయాల నిర్మాణం ● లాంఛనంగా ప్రారంభించనున్న మంత్రి విడదల రజిని

గుంటూరు మెడికల్: ఔషధ నియంత్రణ, పరిపాలన శాఖకు నూతనంగా సొంత భవనం సమకూరింది. ఇప్పటి వరకు అద్దె భవనాల్లో ఉంది. గుంటూరు డీఎంహెచ్‌ఓ కార్యాలయం ఆవరణలో నాలుగు అంతస్తులతో నూతనంగా భవన నిర్మించారు. భవన నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1.30 కోట్లు ప్రత్యేకంగా నిధులు విడుదల చేసింది. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని మంగళవారం ఉదయం 11.30 గంటలకు నూతన భవనాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. గుంటూరు నుంచే రాష్ట్ర వ్యాప్తంగా ఇతర జిల్లాల ఔషధ నియంత్రణ, పరిపాలన శాఖ కార్యాలయాలను వర్చువల్‌గా మంత్రి ప్రారంభించనున్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రితో పాటు జిల్లా ఇన్‌చార్జి మంత్రి ధర్మాన ప్రసాదరావు, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖకు చెందిన పలువురు రాష్ట్ర స్థాయి అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 12 నూతన ఔషధ నియంత్రణ, పరిపాలన శాఖ కార్యాలయాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

సీఎం వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి

ఔషధ నియంత్రణ, పరిపాలన శాఖ ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు ఈ శాఖకు సొంత భవనం లేదు. ప్రస్తుతం గుంటూరు చుట్టుగుంటలో డ్రగ్స్ కార్యాలయం అద్దె భవనంలో ఉంది. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఔషధ నియంత్రణ, పరిపాలన శాఖపై ప్రత్యేక దృష్టి సారించారు. అందులో భాగంగా సదరు విభాగానికి నూతనంగా భవన నిర్మాణాలు చేపట్టేందుకు, అత్యాధునిక పరీక్షలు చేసేందుకు వైద్య పరికరాల కొనుగోలుకు నిధులు మంజూరు చేశారు. కోవిడ్ నేపథ్యంలో భవన నిర్మాణాల్లో కొంత జాప్యం చోటుచేసుకుంది. ప్రస్తుతం భవన నిర్మాణాలు రాష్ట్రవ్యాప్తంగా 12 చోట్ల పూర్తి చేసుకున్నాయి. ఏపీఎంఎస్ఐడీసీ ఆధ్వర్యంలో డ్రగ్స్ కార్యాలయాల నిర్మాణం చేపట్టారు. డెప్యూటీ డైరెక్టర్, అసిస్టెంట్ డైరెక్టర్, డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు, ఇతర కార్యాలయ సిబ్బంది అందరూ ఒకేచోట ఉండేలా భవన నిర్మాణం చేపట్టారు.


ఔషధ నియంత్రణ, పరిపాలన శాఖ కార్యాలయం

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు



ఔషధ నియంత్రణ, పరిపాలన శాఖ 1981 నుంచి ప్రత్యేకంగా విధులు నిర్వహిస్తోంది. గతంలో ఫుడ్ కంట్రోల్ విభాగంతో కలసి ఉండేది. డ్రగ్స్ విభాగం ప్రత్యేకంగా విడిపోయిన నాటి నుంచి నేటి వరకు సొంత భవనం లేకపోవడంతో అద్దె భవనాల్లోనే కార్యాలయం కొనసాగుతోంది. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మా శాఖకు రాష్ట్ర వ్యాప్తంగా భవన నిర్మాణాలు చేసేందుకు నిధులు మంజూరు చేయడం చాలా సంతోషంగా ఉంది. సీఎంకు ప్రత్యేక ధన్యవాదాలు.

– లక్ష్మణ్, ఔషధ నియంత్రణ, పరిపాలన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

LAND FOR SALE

■ ప్రకాశం జిల్లా త్రిపురాంతకము నందు 10 ఎకరముల భూమి అమ్మబడును. కావలసినవారు సంప్రదించగలరు. సెల్ నెం: 9849849311

■ గుంటూరు ఆటోనగర్ ఫేజ్ 1 & 2 SBI బ్యాంక్ దగ్గర ప్లాట్ నెం. 290 నందు 900 గజాల స్థలములో అందులో 150గ॥ల రేకుల షెడ్ నిర్మించిన 20HP కరెంట్ కలిగి 900గ॥ స్థలం అమ్మబడును ✆9177112423

PLOT FOR SALE

■ చీరాల వేటపాలెంలో అనుమల్లిపేట రైతు భరోసా కేంద్రం ఎదురుగా ప్లాట్ నెం 2, 5సెంట్లు ఖాళీ స్థలము రోడ్డు ఫేసింగ్ ప్లాటు అమ్మకమునకు కలదు. సంప్ర॥ 8977922666, 9849850156

TOLET COMMERCIAL

■ గుంటూరు బ్రాడీపేట, 4/7 SOCH షాపుపైన 1వ ఫ్లోర్ లో 1285Sft, మున్సిపల్ వాటర్ & సెల్లార్‌తో అద్దెకు కలదు. మరియు చిన్న షాపులో కూడా అద్దెకు కలవు. సంప్ర॥ 9177970111

SERVICES

FOR SALE

■ తెనాలి చెరువులోగల మంచి టర్నోవర్‌తో రన్నింగ్‌లో ఉన్న ప్రముఖ సూపర్ మార్కెట్ ఫర్నిచర్ అండ్ స్టాక్‌లో కలిపి అమ్మబడును. వివరములకు సంప్రదించండి. 9246440125

GOLD FINANCE

■ శ్రీనివాస్ గోల్డ్ కంపెనీ : బంగారం కొనబడును బ్యాంకులు, ముత్తూట్, ఏ ఇతర సంస్థలోనైన వున్న బంగారం విడిపించి ఆ రోజు మార్కెట్ రేటు ప్రకారం కొనబడును. సంప్ర॥8106615807

■ సంప్ర. సెల్: 79977 89771, బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో ఉన్నవి ఈ రోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. (100% జెన్యూన్)

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999

WANTED

■ ప్రముఖ సంస్థ లో పనిచేయుటకు మార్కెటింగ్ ఆఫీసర్లు, టెలీకాలర్స్ DTP ఆపరేటర్లు మహిళ/పురుషులు కావలెను. జీతం+ అలవెన్సులు కలవు. 8639578021

■ వాచ్‌మెన్‌గా పనిచేయుటకు భార్యభర్తలు కావలెను. వసతి మరియు భోజనం కల్పించబడును. జీతం: పనినిబట్టి 10,000 నుండి 13,000 వరకు ఇవ్వబడును. మార్ట్ మైండ్స్, 3/11, బ్రాడీపేట, గుంటూరు. 8008556088

■ గుంటూరు లక్ష్మీపురంలోని ప్రముఖ కంపెనీ నందు 12 గం॥ డ్యూటీ చేయుటకు లేడి సెక్యూరిటీ గార్డులు కావలెను. అ: 10th వయసు: 20-35 సం॥ జీతం॥12-13వేలు. 6304194247, 8464049236

■ గాయత్రి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో పని చేయుటకు రిసెప్షనిస్ట్‌లు, MLT ల్యాబ్ టెక్నీషియన్స్, PROలు కావలెను. సంప్ర: ఓల్డ్‌క్లబ్‌రోడ్, కొత్తపేట, గుంటూరు. 8008998100

■ Wanted Wow బ్యూటీ స్టూడియో నందు పనిచేయుటకు అనుభవంగల లేడీబ్యూటీషియన్స్ కావలెను. ESI హాస్పిటల్ దగ్గర, సాయిక్రిష్ణ అపార్ట్‌మెంట్‌ప్రక్కన,గుంటూరు ✆7386088007

■ దేశంలోనే నెం.1 నెట్వర్క్ GTPL ద్వారా మన బాపట్లలో కేబుల్ ఇంటర్నెట్ మరియు OTT సేవలు ప్రారంభించబోతున్న బాపట్ల కేబుల్ టెలివిజన్ నెట్వర్క్ సంస్థ నందు పనిచేయుటకు టెక్నీషియన్స్ అసిస్టెంట్స్ కావలెను. Q: ఇంటర్ ఆపైన. 9479475757

■ గుంటూరు బస్టాండ్ ఎదురు ప్రముఖ ఆఫీస్ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. Qul:10th డిగ్రీ. జీతం:8000-9000. వర్క్ టైమ్ 9AM-6PM. ✆9989398775

■ హైరిచ్ ఆన్‌లైన్ స్టోర్‌లో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం॥ 25,000-50,000, 2/2 బ్రాడీపేట. 7675016352

■ ప్రముఖ సంస్థలో జంట్స్ సెక్యూరిటీ గార్డ్స్ 8గం॥ డ్యూటీ బాపట్లలో & తెనాలిలో జంట్స్, లేడీ సెక్యూరిటీ గార్డ్స్ 8గం॥ డ్యూటీ చేయుటకు కావలెను. 10thపాస్. 8106220281, 6300049654

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059508686

■ గుంటూరు చౌడవరంలో శ్రీ గణపతి సచ్చిదానంద ఆశ్రమములో వున్న ఆంజనేయ, రాజరాజేశ్వరి, వినాయక స్వాముల దేవాలయము నందు సేవ చేయుటకు పూజారులు కావలెను. పారితోషికముతోపాటు వసతి, పిల్లలకు ఉచిత విద్య తదితర సౌకర్యములు కలవు. శ్రీ గణపతి సచ్చిదానంద స్వామివారి భక్తులకు ప్రాధాన్యత. గోపీకృష్ణ. 9846514546

■ ప్రముఖ కంపెనీకి మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్‌టైం 1గం॥ పోస్టల్ కవర్స్‌పై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్స్ కలవు. కాల్/వాట్సప్. 9704987227

■ వైష్ణవి కాలేజ రైల్వే స్టేషన్ రోడ్, తెనాలి నందు గల హాస్టల్‌లో ఉండటానికి ఆసక్తి ఉన్న లేడి కేర్ టేకర్ అండ్ జంట్స్ కేర్ టేకర్ కావలెను. అర్హత: ఏదేని డిగ్రీ. 9701399994

■ ప్రముఖ స్పిన్నింగ్ మిల్ నందు పనిచేయుటకు 5-10 సం॥ అనుభవం గల మార్కెటింగ్ మేనేజర్ కావలెను. సంప్ర॥✆9515661399, email : spinningindus@gmail.com

■ Wanted Teachers Pre KG to 2nd Academic Incharge, Fluency in English is Must. Montessori School, Guntur. 8121400100

■ ప్రముఖ విద్యాసంస్థకు పనిచేయుటకు PRO/ టెలికాలర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం, కమీషన్ ఇవ్వబడును. అర్హత: ఇంటర్/డిగ్రీ. 9966977267

■ ఇంటి దగ్గర ఉండి మా కంపెనీ బల్బులు ఫిట్ చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000-20,000 వరకు జీతం. మరిన్ని వివరాలకై సంప్ర॥ 6301728311

■ Wanted Marketing Executive(Male) for a Reputed Packaging industry. Loc: Guntur. Qul: Any Degree. Age: 20-35y, Sal: 20k+ Incentives. 9398450877

■ చీరాలలోని టిప్‌టాప్ డ్రైక్లీనర్స్ నందు పని చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. 20-40 వయస్సు జీతం 10వేలు Qly:8th ✆ 96034 63553. (చీరాల పరిసరవారికి ప్రాధాన్యత)

■ మారం వెంకారెడ్డి రియల్ ఎస్టేట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, గుంటూరు నందు పని చేయుటకు రియల్ ఎస్టేట్ రంగంలో అనుభవం కలిగిన Marketing Managers కావలెను. సంప్రదించవలసిన ఫోన్ నెం: ✆ 80744 32717, 98490 00978.

■ స్టార్ హోంటెక్ Hyd. లో వృద్ధులకు, పేషెంట్లకు సేవ చేయుటకు బేబీకేర్, ఇంటి/వంటపనికి స్త్రీ/పు. టెలీకాలర్స్ కావలెను. జీతం : 18,000/- to 25,000/-. రూం + భో. ఫ్రీ. ఫోన్ : 86391 32775, 86398 28228

■ ప్రముఖ కాలేజీ కొరకు గుంటూరులో పని చేయుటకు లేడీ టెలీకాలర్స్ కావలెను. అర్హత : Any Degree. గుంటూరు సిటీ వారికి ప్రాధాన్యత. సంప్ర॥ ✆ 9441178494

■ Wanted English, Hindi, Social Teachers VI-X E.M. Salary Negotiable, Free Boarding, Lodging. Cont: Paparao High School, K.Uppalapadu Near Tanguturu, Prakasam (Dist.) ✆ 99490 96381.

■ Training and Placement Officer కావలెను. Python and Java Teacher కావలెను. సంప్రదించండి. ✆ 90100 24191, 93466 75483

■ NRI తల్లిదండ్రులకు, వృద్ధులకు వారి ఇంటి వద్దనే ఉండి చూసుకొనుటకు, ఆయాలు, కేర్‌టేకర్స్ M/F హెల్పర్లు కావలెను. Salary 14-20K వసతి + భోజనం కలదు. ✆ 91608 35559, 78158 35561

■ 13,500/- జీతం, 8 గం॥ డ్యూటీ+OT Qul: 8th, ఫ్రీ రూం, తక్కువ రేటుకు భోజనం. సెక్యూరిటీ గార్డ్స్ కోదాడ దగ్గర చేయుటకు కావలెను. ✆ 86884 17132, 63008 79854, 93469 73791

■ సె॥ గార్డ్స్, 12 గం. డ్యూటీ, పల్నాడు జిల్లా, పిడుగురాళ్ళ పరిసర ప్రాంతాలలో అర్జంటుగా కావలెను. జీతం: 13,000/- + PF, ESI. సంప్ర॥ ✆ 94902 48039, 94903 80213

■ హరిత హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవచేయుటకు హెల్పర్స్, కేర్‌టేకర్స్, ఆయాలు, అటెండర్స్ ఏజెంట్స్ (M/F) కావలెను. జీతం : 18-25 వేలు. రూం+మీల్స్ ఫ్రీ. ఫోన్ : 8501869108.

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్ లో పనిచేయుటకు లేడీ వార్డెన్స్, లేడీ సూపర్‌వైజర్స్, నర్సులు, ఆయాలు, భార్యాభర్తలు కావలెను. ఫోన్ : 9391036831, 9246585901.

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే (4 లైన్లు)
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
97034 67843
97030 13015
92904 02000

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.